# జీవీఎంసిలో 'జగనన్నకు చెబుదాం'కు 57వినతులు



### జివిఎంసి అదనపు కమిషనర్ డాక్టర్ వై.శ్రీనివాసరావు

విశాఖపట్నం డిసెంబర్ 4:- జివిఎంసి కమిషనర్ సిఎం సాయికాంత్ వర్మ ఆదేశాల మేరకు జివిఎంసి ప్రధాన కార్యాలయంలో "జగనన్నకు చెబుదాం" కార్యక్రమాన్ని జివిఎంసి అదనపు కమిషనర్ డాక్టర్ వై.శ్రీనివాసరావు సోమవారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న "జగనన్నకు చెబుదాం" కార్యక్రమానికి జివిఎంసి కి సంబంధించి 57 అర్జీలు స్వీకరించడం జరిగిందని తెలిపారు. అందులో ముఖ్యంగా ఒకటవ జోన్ కు 1, రెండవ జోన్ కు 15, 3వ జోన్ కు 12, నాలుగవ జోన్ కు 3, 5వ జోన్ కు 5, ఆరవ జోనుకు 10, 7వ జోన్ కు 1, 8వ జోన్ కు 5, జివిఎంసి ప్రధాన కార్యాలయానికి 5, ఫిర్యాదులు అందాయని తెలిపారు. అలాగే జివిఎంసి పరిపాలన విభాగానికి 1, రెవెన్యూ విభాగమునకు 7, ప్రజా ఆరోగ్య విభాగమునకు 4, పట్టణ ప్రణాళిక విభాగమునకు 32, ఇంజనీరింగ్ విభాగమునకు 7, మొక్కల విభాగానికి 1, యు సి డి విభాగానికి 5 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు.ఈ ఫిర్యాదులను సంబంధిత విభాగాధిపతులు నిర్ణీత సమయంలో ప్రజలు పెట్టుకున్న అర్జీలను పరిష్కరించాలని జివిఎంసి కమిషనరు ఆదేశించారన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనరు డా.వై. శ్రీనివాసరావు, ప్రధాన ఇంజినీరు రవికుమార్, సిసిపి సురేష్, చీఫ్ మెడికల్ ఆఫీసరు డా.నరేష్ కుమార్, డెప్యూటీ డైరెక్టర్ ఆఫ హార్టికల్చర్ ఎం.దామోదరావు, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ వాసుదేవరావు, కార్యదర్శి పి నల్లనయ్య, ఎఫ్.ఎ %ఽ% ఎ.ఓ మల్లికాంబ, పర్యవేక్షక ఇంజినీర్లు కృష్ణారావు, శ్యాంసన్ రాజు, గోవిందరావు, రామమోహనరావు, కెవిఎన్ రవి, డిపిఓ చంద్రిక, అసిస్టెంట్ మెడికల్ ఆఫీసరు డా.కిషోర్, బయోలజిస్ట్ సాంబమూర్తి, డిసిపిలు, ఎసిపిలు, యుసిడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వర్షంలో లోతట్టు ప్రాంతాలను సందర్శించిన ఎమ్మెల్యే వాసుపల్లి

### తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే



విశాఖపట్నం, డిసెంబర్ 4, మేజర్న్యూస్:విశాఖ దక్షిణ నియోజకవర్గం పాతనగరం సముద్రం ఆనుకొని వున్నా లోతట్టు ప్రాంతాలు ముఖ్యంగా 39వార్డ్ ఫెర్రీ రోడ్, చిలకపేట ఏరియాలలో జీవీఎంసీ అధికారులతో సందర్శించి ఎటువంటి పరిణామాలు జగరకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ప్రజలను అప్రమత్తం చేయాలనీ ఆదేశించారు.అందులో భాగంగా...ఫెర్రీ రోడ్ ఏరియాలో యూజీడి సమస్య వలన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని సౌత్ కంప్లైంట్ గ్రూప్ లో వైస్సార్సీపీ నాయకులు తెలియజేయగానే వెంటనే ఎమ్మెల్యే గారు స్పందించి జీవీఎంసీ వాటర్ సప్లై సిబ్బంది తో వెళ్లి సమస్యలు పరిష్కారం చేయాలనీ ఆదేశించారు.అదేవిదంగా ఫెర్రీ రోడ్ లో స్లమ్ లో ప్రతీ ఇంటికి మంచి నీటి కొళాయి వెయ్యాలని కోరారు.ఫ్రీ రోడ్ చివరి భాగంలో పందులు మేపు తున్నారని దీని వలన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ప్రజలు తెలియజేయగానే వెంటనే జోనల్ కమీషనర్ గారితో తగు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.కొంతమంది ముస్లిమ్స్ సోదరులు గత కొన్ని సంవత్సరాలనుండి మేరిమాత పండుగ సమయాలలో క్రొవ్వొతులు అమ్ముకొనేందుకు షాప్ ఏర్పాటు చేసుకున్నది పోలీస్ అధికారులు తీసివేశారని తెలియజేయగానే వెంటనే ఎమ్మెల్యే హార్బర్ పోలీస్ స్టేషన్ సీఐ గారితో మాట్లాడి న్యాయం చేయగా వారు ఎమ్మెల్యే గారికి కృతజ్ఞతలు తెలిపారు.అలాగే చిలకపేట లో డ్రైన్స్ క్లియర్ చేయకపోవుట వలన డ్రైనేజే వాటర్ ఫ్లో అవ్వక నిలిచిపోయిన కారణంగా అక్కడ నివసించే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వైస్సార్సీపీ కార్యకర్తలు తెలియజేయగానే వెంటనే జీవీఎంసీ ఇంజనీరింగ్ సిబ్బంది తో వెళ్లి సమస్య పరిష్కరించాలని ఆదేశించారు.అదేవిదంగా నూతనంగా డ్రైన్ వర్క్ మంజూరు అయినాకూడా పనులు సదరు కాంట్రాక్టర్ వారు ప్రారంభించలేదని ఏఈ గారు తెలుపగా వెంటనే సంబందించిన కాంట్రాక్టర్ గారితో మాట్లాడి డ్రైన్ వర్క్ వేగవంతం చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే తో పాటు %ాఖమీా% చైర్మన్ కొల్లి సింహాచలం, సౌత్ మైనారిటీ సెల్ ప్రెసిడెంట్ ముజేబఖాన్, బాబ్జి, రాజేష్, అనిల్, ఆది, సచివాలయం కన్వీనర్స్, గృహశారదులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్లను పర్యవేక్షించిన డిప్యూటీ మేయర్ శ్రీధర్



మద్రిపాలెం, మేజర్ న్యూస్: పశ్చిమ నియోజకవర్గం 52వ వార్డు, పాత కరాసాలో నియోజకవర్గ సమన్వయకర్త అడారి ఆనంద్ సారధ్యంలో సుమారు 1. 50 లక్షల రూపాయల వ్యాయామంతో మంజూరు కాబడి నిర్మాణ దశలో ఉన్న సి.సి రోడ్లను విశాఖ నగర డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ సోమవారం పర్యవేక్షించారు. తుఫాను ప్రభావం తగ్గిన వెంటనే మిగిలి ఉన్న అన్ని కాలనీల రోడ్డు పనులను తిరిగి ప్రారంభిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యుత్తు ప్రమాదాలపట్ల ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించాలి

### ఎప్పటికప్పుడు టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సూచనలు
### కంట్రోలు రూములు ఏర్పాటు చేశాం
### -పృథ్వీతేజ్ ఇమ్మడి ఐఏఎస్, సియండి, ఈపిడిసిఎల్



విశాఖపట్నం, డిసెంబర్ 04: 'మిచాంగ్' తుఫాను ప్రభావంతో వర్షాలు, గాలుల కారణంగా కలిగే విద్యుత్తు ప్రమాదాలు, అంతరాయాల పట్ల ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించాలని వినియోగదారులకు ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ(ఏపీఈపిడిసిఎల్) చైర్మన్ %ఽ% మేనేజింగ్ డైరెక్టర్ పృథ్వీతేజ్ ఇమ్మడి విజ్ఞప్తి చేసారు. ప్రమాదాలు, అంతరాయాలకు సంబందించిన సమాచారాన్ని టోల్ ఫ్రీ నంబర్ 1912 కి తెలియచేయాలని సూచించారు.సంస్థ కార్పొరేట్ కార్యాలయంనుంచి ఎప్పటికప్పుడు టెలీ కాన్ఫరెన్స్ లు నిర్వహిస్తు విద్యుత్తు పునరుద్ధరణ చర్యలు చేపట్టేందుకు సంస్థ డైరెక్టర్లకు మరియు ఐదు సర్కిళ్ల అధికారులకు అవసరమైన సూచనలు చేస్తున్నారు.తుపాను సహాయక కేంద్రాలకు, హాస్పిటల్లకు తప్పనిసరిగా విద్యుత్ సదుపాయం ఉండేలా చర్యలు తీసుకోవాలని శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, రాజమండ్రి, ఏలూరు సర్కిళ్ల ఎస్ఈలను ఆదేశించారు.తుఫాను ప్రభావానికి తెగిపడే విద్యుత్ వైర్లను, విద్యుత్ స్తంభాలను, ట్రాన్స్ఫార్మర్లను సరిచేయడానికి అవసరమైన యంత్రాంగాన్ని, పరికరాలను, సిబ్బందిని అప్రమత్తంగా, అందుబాటులో ఉంచాలని సూపరింటెండింగ్ ఇంజనీర్లకు సియండి ఆదేశాలిచ్చారు.డైరెక్టర్ ఆపరేషన్స్ బి.రమేష్ ప్రసాద్ రాజమండ్రి సర్కిల్, డైరెక్టర్ ప్రాజెక్ట్స్ ఏవివి సూర్యప్రతాప్ ఏలూరు సర్కిల్ లో పునరుద్ధరణ చర్యల ఏర్పాట్లను ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తున్నారు. కంట్రోలు రూములు ఏర్పాటువినియోగదారుల నుంచి వచ్చే విద్యుత్తు అంతరాయాల ఫిర్యాదులను, సమస్యలను నమోదు చేసుకునేందుకు ఐదు జిల్లాల్లో కంట్రోలు రూములు ఏర్పాటు చేసామని సియండి పృథ్వీతేజ్ తెలిపారు. తెగిపడిన విద్యుత్ వైర్లు, పడిపోయిన విద్యుత్ స్తంభాలు, స్తంభాలపైన, లైన్లపైన పడిపోయిన చెట్లు/చెట్లకొమ్మల పట్ల, పాడైపోయిన ట్రాన్స్ఫార్మర్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించాలని, వాటి సమాచారాన్ని టోల్ ఫ్రీ నెం. 1912, వాట్సాప్ చాట్ నెంబర్ 8500001912, కంట్రోలు రూమ్ ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి తెలియజేయాలని సియండి విజ్ఞప్తి చేసారు.

కంట్రోలు రూమ్ ఫోన్ నెంబర్లు

టోల్ ఫ్రీ నెంబర్ 1912కార్పోరేట్ ఆఫీసు 9440816373 శ్రీకాకుళం 9490612633 విజయనగరం 9490610102 విశాఖపట్నం 7382299975రాజమండ్రి 738229996 ఏలూరు 9440902926

పృథ్వీతేజ్ ఇమ్మడి ఐఏఎస్, సియండి, ఈపిడిసిఎల్

# పంచాయతీ సంతకాలు స్టాంపు లేని రసీదులు.



జలుమూరు డిసెంబర్ 04 మేజర్ న్యూస్ :జలుమూరు మండలం శ్రీముఖలింగం గ్రామపంచాయతీలో పంచాయితీ స్టాంపులేని రసీదులువెలుగులోకి వచ్చాయి. మూడవ కార్తీక సోమవా సందర్భంగా శ్రీమధుకేశ్వరుని దర్శనానికి వివిధ వాహనాలు తో భక్తులు దర్శనానికి వస్తారు వాహనాలు పార్కింగ్ చేసేందుకు గ్రామపంచాయతీ అనుమతితో కాంట్రాక్టర్కు అప్పగిస్తారు. రసీదుల పైన గ్రామపంచాయతీ స్టాంపు వేసి అందజేస్తారు అయితే కొందరు గ్రామపంచాయతీ స్టాంపు లేకుండా అక్రమంగారసీదులు వాహనదారులకి ఇచ్చి ఆ మొత్తాన్ని వారి జోబుల్లో వేసుకుంటున్నారు. ఈ విషయాన్ని పలువురు వాహనదారులు గమనించి విలేకరులకు వెల్లడించారు. పంచాయతీ అధికారులు దేవాదాయ శాఖ అధికారులు పోలీస్ సిబ్బంది పర్యవేక్షించాలని పలువురు వాహనదారులు కోరుతున్నారు.

# శ్రీకనకమహాలక్ష్మీ అమ్మవారి మార్గశిర మాసోత్సవ పోస్టర్ ఆవిష్కరణ

విశాఖపట్నం, డిసెంబర్ 4, మేజర్న్యూస్: ఉత్తరాంధ్ర ఇలవేల్పు, కోర్కెల తీర్చే కల్పవల్లి శ్రీకనకమహాలక్ష్మీ అమ్మవారి మార్గశిర మాసోత్సవాల పోస్టర్ను సోమవారం ఆశీలుమెట్టలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విశాఖ దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్కుమార్ ఆవిష్కరించారు. ఈ నెల 13వ తేదీ నుంచి వచ్చే నెల 11వ తేదీ వరకు మార్గశిర మాసోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేస్తోంది. మార్గశిరమాసోత్సవములు అత్యంత వైభవంగా, భక్తులకు ఎటువంటి అసౌకర్యము కలగకుండా ఏర్పాట్లు చేసి ఉత్సవములను జయప్రదముగా నిర్వహించాల్సిందిగా ఎమ్మెల్యే వాసుపల్లి సూచించారు. మార్గశిర మాసోత్సవ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో శ్రీకనకమహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానం ఛైర్మన్ కొల్లి సింహాచలం, దేవస్థానం డిప్యూటీ కమిషనర్ శిరీష, ట్రస్టు బోర్డు సభ్యులు ఎం. ధనలత, బి. అనురాధ, ఎస్. సతీష్, వి. మారుతి ప్రసాద్, ఎస్. సురేష్, జి. ప్రకాష్, సహాయ కార్యనిర్వహణాధికారి కె. తిరుమలేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.



# వర్షంలో లోతట్టు ప్రాంతాలను సందర్శించిన ఎమ్మెల్యే వాసుపల్లి

### తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశం

విశాఖపట్నం, డిసెంబర్ 4, మేజర్న్యూస్: విశాఖ దక్షిణ నియోజకవర్గం పాతనగరం పరిధిలోని సముద్రానికి ఆనుకొని వున్న లోతట్టు ప్రాంతాలైన 39వ వార్డు పరిధిలోని ఫెర్రీరోడ్, చిలకపేటల్లో సోమవారం ఉదయం వర్షంలో జీవీఎంసీ అధికారులతో ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్కుమార్ సందర్శించారు. ఎటువంటి పరిణామాలు జగరకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, ప్రజలను అప్రమత్తం చేయాలని అధికారులను ఆదేశించారు. ముందుగా ఫెర్రీ రోడ్ ఏరియాలో యూజీడి సమస్య వలన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని సౌత్ కంప్లైంట్ గ్రూప్ లో వైస్సార్సీపీ నాయకులు తెలియజేయగానే వెంటనే ఎమ్మెల్యే స్పందించి, జీవీఎంసీ వాటర్ సప్లై సిబ్బందితో వెళ్లి సమస్యలు పరిష్కారించాలని ఆదేశించారు. చిలకపేట లో డ్రైన్స్ క్లియర్ చేయకపోవుటంతో డ్రైనేజే వాటర్ ఫ్లో అవ్వక, నిలిచిపోయిన కారణంగా అక్కడ నివసించే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, తక్షణం పరిష్కరించాలని అధికారులను ఎమ్మెల్యే వాసుపల్లి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు శ్రీకనకమహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానం ఛైర్మన్, వైసీపీ మండల అధ్యక్షులు కొల్లి సింహాచలం, సౌత్ మైనారిటీ



సెల్ ప్రెసిడెంట్ ముజేబఖాన్, వైసీపీ నాయకులు బాబ్జి, రాజేష్, అనిల్, ఆది, సచివాలయం కన్వీనర్స్, గృహసారధులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించిన జడ్పీ సీఈవో ఆర్.వెంకట్రామన్



**మెలియాపుట్టి, డిసెంబర్ 4, మేజర్న్యూస్:** మరణించిన వారి పేర్లను ఓటర్ల జాబితా నుంచి తొలగించాలని,యువ ఓటర్ల నమోదుపై బిఎల్ఓలు దృష్టి సారించాలని జడ్పీ సీఈవో ఆర్. వెంకట్రామన్ ఆదేశించారు. ఆయన ఆదివారం మెలియాపుట్టి మండల కేంద్రంలో మెలియాపుట్టి ప్రాథమిక పాఠశాల మరియు చాపర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చాపర ప్రాథమిక పాఠశాలలోని పోలింగ్ కేంద్రాల్లో ఆదివారం నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు. బిఎల్ఓలు రిజిష్టర్ లు, క్లెయిములు, దరఖాస్తులను తనిఖీ చేశారు. ఫామ్ 6,7,8 దరఖాస్తులను, స్లిప్పులు స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరణించిన వారి పేర్లు జాబితాలో లేకుండా చూడాలన్నారు. మరణించిన ఓటరు కుటుంబ సభ్యులకు నోటీసులు ఇచ్చి, వారి పేర్లను జాబితాల నుంచి తొలగించాలని ఆదేశించారు. కుటుంబ సభ్యుల నుంచి డెత్ సర్టిఫికెట్ తీసుకొని గానీ లేదా పంచనామా నిర్వహించి గాని వారి పేర్లు తొలగించవచ్చని సూచించారు. అలాగే 18 ఏళ్లు దాటిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించాలని ఆదేశించారు. ప్రత్యేక ఓటర్ల నమోదు కార్యక్రమంలో ప్రధానంగా వీటిపైనే దృష్టిసాదించాలని సూచించారు. అలాగే డోర్ టు డోర్ సర్వే ని అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని ప్రతి ఇంటికి బిఎల్ఓలు తప్పనిసరిగా వెళ్లి సర్వే చేయాలని ఆదేశించారు. అదేవిధంగా అనామలిస్ కి సంబంధించి, ఒకే డోర్ నెంబరు లో పదిమంది కంటే ఎక్కువ ఉన్న ఓటర్లు, సున్నా లేక తప్పుడు డోర్ నెంబర్లు నమోదైన ఇళ్లకు వెళ్లి తనిఖీ చేసి జాబితాల్లో సరిచేయాలని సూచించారు ఎటువంటి తప్పులు లేకుండా అత్యంత ఖచ్చితమైన ఓటర్ల జాబితాను రూపొందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ పి.సరోజినీ, డిప్యూటీ తాసిల్దార్ వి.శంకర్రావు, వీఆర్వో అన్నాజీ రావు, పాల్గొన్నారు.

# టాటా ఏ ఐ ఏ ఫార్చ్యూన్ గ్యారెంటీ రిటైర్మెంట్ రెడీనెస్ ప్లాన్ ప్రారంభం

విశాఖపట్నం, డిసెంబర్ 4, మేజర్న్యూస్ టాటా ఏ ఐ ఏ ఫార్చ్యూన్ గ్యారెంటీ రిటైర్మెంట్ రెడీ ప్లాన్ను అందుబాటులోకి తీసుకు వచ్చినట్టు ఆ సంస్థ ప్రతినిధి వెల్లడించారు. ఇది టాటా ఏ ఐ ఏ లైఫ్ ఇన్సూరెన్స్ హామీనిచ్చే ప్రయోజనాలు ఆకట్టుకునే ఫీచర్లతో జీవితాన్ని పూర్తిగా స్వీకరించగలరని నిర్ధారిస్తుందన్నారు. టాటా ఏ ఐ ఏ ఫార్చ్యూన్ గ్యారెంటీ రిటైర్మెంట్ రెడీ ప్రధాన మూడు ప్లాన్ల నుండి మై పెన్షన్, పార్టనర్ పెన్షన్ మరియు పార్టనర్ పెన్షన్ ప్లస్. ప్రతి ఎంపిక వేర్వేరు అవసరాలను అందిస్తుందన్నారు. వెస్టింగ్పై 6 శాతం హామీతో కూడిన జోడింపును రిటైర్మెంట్ కార్పస్ను పెంచండి వెస్టింగ్ అడిషన్: పాలసీ వ్యవధి ముగింపులో ఒకేసారి వెస్టింగ్ అడిషన్ను పొందండి, ప్లాన్ యొక్క మొత్తం ప్రయోజనాలను మరింత మెరుగుపరుస్తుంది.ప్రీమియం చెల్లింపు సౌలభ్యం: సింగిల్, లిమిటెడ్ లేదా రెగ్యులర్ ప్రీమియం చెల్లింపు నిబంధనలను ఎంచుకోవడం ద్వారా మీ ఆర్థిక ప్రాధాన్యతలకు అనుగుణంగా ప్లాన్ను రూపొందించండి. ప్రత్యేక తగ్గింపులు ఉన్నాయని చెప్పారు

# మిచాంగ్ తుఫాన్పై అప్రమత్తంగా ఉండాలి

### తాహశీల్దార్లు, ఎంపీడీవోలకు కలెక్టర్ రవి పట్టన్ శెట్టి ఆదేశాలు



**అనకాపల్లి, డిసెంబర్ 4, మేజర్న్యూస్:** మిచోంగ్ తుఫాను దూసుకు వస్తు న్నందున జిల్లాలో తాసిల్దారులు ఎంపీడీవోలు ఇతర యంత్రాంగం పూర్తి అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి ఆదేశించారు. సోమవారం రాత్రి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో ఆయన మాట్లాడుతూ అధికారులం దరూ తప్పనిసరిగా ప్రధాన కార్య స్థావరంలో ఉండాలన్నారు. ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తూ ఉండాలని ఎప్పుడు ఏ సంఘటన జరిగినా వెంటనే తనకు తెలియజే యాలని చెప్పారు. ముఖ్యంగా మనుషులు పశువులు మరణించకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాల న్నారు. పక్కా ఇల్లు కానిచోట పరిస్థితిని పరిశీలించి వారిని తుఫా ను శిబిరాలకు తరలించాలన్నారు. రెండు మూడు రోజులలో డెలివరీ అయ్యే గర్భి ణులను ముందుగానే ఆసుపత్రికి చేరవేయాలన్నారు. మండలాల్లో ఉన్న అధికార యంత్రాంగంతో పాటు సచివాలయాల సిబ్బంది వాలంటీర్లను కూడా అప్రమత్తం చేయాలన్నారు. వృద్ధులు చిన్నపిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ప్రమాదాల సమయంలో అవసరమైన ట్రాక్టర్ జెసిబి పవర్ రంపాలు, తాళ్లు, ఇతర పరికరాలు ముందుగానే సిద్ధం చేసుకోవాలన్నారు. ఎక్కడ ఏ ప్రమాదం జరిగిన అరగంటలోగా సహాయం అందాలన్నారు. శిబిరాలలో నిత్యవసరాలు మంచినీరు ఉంచాలన్నారు. విద్యుత్తు స్తంభాలు చెట్లు మొదలైన వాటిపై నిఘా ఉంచాలన్నా రు. సముద్ర తీర ప్రాంతాలకు సందర్శకులు వెళ్లకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలన్నారు. పంట నష్టం ఎక్కువగా జరగకుండా రైతులకు తగిన సలహాలు ఇవ్వాలన్నారు తుఫాను ముగిసిన తర్వాత, పారిశుధ్యం మెడికల్ క్యాంపులు మొదలైనవి ఏర్పాటు చేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్సో జాయిం ట్ కలెక్టర్ ఎం. జాహ్నవి, డిఆర్ఓ బి.దయానిధి, సిపిఓ జి.రామారావు, జిల్లాలోని మండలాల నుండి తాసిల్దారులు ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ గెలుపుకు కృషి చేయాలి

### పాతపట్నం నియోజకవర్గ జనసేన ఇన్చార్జ్ గేదెల చైతన్య



**మెలియాపుట్టి, డిసెంబర్ 4, మేజర్న్యూస్:** మద్రిపాడు పంచాయతీలోని జలక లింగపురం గ్రామంలో సర్పంచ్ రవ్వల అనురాధ గణపతిని కలిసి పంచాయతీలో జనసేన టిడిపి సంయుక్తంగా కార్యక్రమలను ముమ్మరం చేసి నియోజవర్గంలో గెలుపుకు కృషి చేయాలని పాతపట్నం నియోజవర్గం జనసేన ఇంచార్జ్ గేదెల చైతన్య సూచించారు. స్థానిక మండలంలోని పలు గ్రామాలను విస్తృతంగా పర్యటించి నాయకులకు కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు. ముకుందపురం పంచాయతీ కాపు ముకుందపురం గ్రామంలో గ్రామస్తులతో జనసేన పార్టీ మరి టిడిపి పొత్తు పెట్టుకున్న ఆ గ్రామంలో ఇంచార్జ్ గేదెల చైతన్య అక్కడ మహిళల తో టిడిపి జనసేన ఉమ్మడి మేనిఫెస్టో ని వివరించడం జరిగింది. అలాగే మూల ముకుందపురం సవర ముకుందపురం గ్రామాల్లో ముమ్మర పర్యటన చేశారు. గొడ్డ, గ్రామంతో పాటు పడ్డ పంచాయతీలు పడ్డ గ్రామంలోని టిడిపి, జనసేన పార్టీ నాయకుల్ని కలిసి భవిష్యత్ కార్యక్రమం గూర్చి టిడిపి ఉమ్మడి ప్రభుత్వం స్థాపించేందుకు అహర్నిశలు కలిసి పనిచేద్దామని పిలుపునిచ్చారు. అనంతరం దీనబందుపురం గ్రామంలో హరిపురం రామారావు ప్రమాదంలో కాలు విరిగిపో వడంతో ఆయన హాస్పిటల్ నుంచి డిశ్చార్జ్ ఇంటి వద్ద వారిని పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మెలియాపుట్టి మండల జనసేన పార్టీ నాయకులు దుక్క బాలరాజు, సవాలాపురం చంటి, చింతల ప్రశాంత్, లక్ష్మీపురం కిరణ్, సవర రామమూర్తి, గేదె లక్ష్మి, ఆసరి హేమావతి, అర్జున్, మాణిక్యం శ్రీను, చక్రపాణి మజ్జి, రానా జనార్దన్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# మౌనం కూడా విజయ సోపానమే

**కొయ్యూరు, డిసెంబర్ 4, మేజర్న్యూస్:** ఒక మేధావి మౌనం ఒక రాష్ట్ర భవిష్యత్తును మార్చిన సంఘటన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రత్యక్షంగా నిరూపితమైందని మండల తెదేపా నేతలు పేర్కొన్నారు. కొన్నిసార్లు యుద్ధం గెలవాలంటే శత్రువుని చంపడం ఓడించడమో కాదని కొన్నిసార్లు మౌనంగా ఉండటం కూడా విజయానికి నిదర్శనమే అని తెదేపా జాతీయ అధ్యక్షుడు అధినేత చంద్రబాబు నిరూపించారని తెలియజేశారు. తెలంగాణ ఎన్నికల్లో పోటీ లేకుండా మౌనం ద్వారానే విజయం సాధించవచ్చు అని నిరూపించడం అభినందనీయ మన్నారు. 2024 ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్లో కూడా వార్ వన్ సైడ్ అవుతుందని తప్పనిసరిగా తెలుగుదేశం పార్టీ అధికారాన్ని దక్కించుకుంటుందని అభిప్రాయా న్ని వ్యక్తం చేశారు. పాడేరు నియోజకవర్గంలో రానున్న ఎన్నికల్లో తెదేపా విజయం తథ్యమని భీమా వ్యక్తం చేశారు. తెదేపా విజయానికి జనసేన తెలుగుదేశం పార్టీ నేతలు కార్యకర్తలు సమిష్టిగా సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్య క్రమంలో తెదేపా మండల అధ్యక్షుడు గొలిసింగి సత్యనారాయణ, మాజీ ఏఎంసీ చైర్మన్ చిట్టిబాబు మాజీ జెడ్పిటిసి శ్రీరామ్మూర్తి ఐటీడీపీ ఇన్చార్జి కురుజు శ్రీనుబాబు మాజీ ఎంపీటీసీ శివరామరాజు ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి రామ్మూర్తి చిరంజీవి భీమరాజు దేవుడు చంద్రరావు రాజబాబు తదితర పలువురు పాల్గొన్నారు.

# విశాఖలో స్కూజో ఐస్ 'ఓ' మ్యాజిక్ రెండు కొత్త ఫ్రాంచైజ్ అవుట్లెట్ల ప్రారంభం



విశాఖపట్నం, డిసెంబర్ 4, మేజర్న్యూస్: భారతదేశపు మొట్టమొదటి లైవ్ పాప్సికల్ కాన్సెప్ట్ డెజర్ట్ కేఫ్ అయిన స్కూజో ఐస్ 'ఓ' మ్యాజిక్ విశాఖపట్నంలో బీచ్ రోడ్, ద్వారకా నగర్ రెండు చోట్ల కొత్త ఫ్రాంచైజ్ అవుట్లెట్ల ప్రారంభించింది. బీచ్ రోడ్ ఫ్రాంచైజీ ప్రారంభోత్సవంలో ఎంపీ ఎం.వి.వి. సత్యనారాయణ, చమల్జీ ఇన్ఫ్రా ఎండి జయ లక్ష్మి ఏజెన్సీస్ చైర్మన్ ఎం హనుమంత రావు, ఎంకేఎస్ అసోసియేట్స్లో న్యాయవాది ఎం. సత్య వెంకటేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా స్కూజో ఐస్ 'ఓ' మ్యాజిక్ వ్యవస్థాపకుడు డైరెక్టర్ గగన్ ఆనంద్ మాట్లాడుతూ, "విశాఖపట్నంలో ప్రత్యేకంగా బీచ్ రోడ్ ద్వారకా నగర్లోని శక్తివంతమైన ప్రదేశాలలో మా కొత్త శాఖలతో ఈ నగరంలో ప్రజలకు స్వీట్లు డెజర్ట్ల పట్ల ఉన్న ప్రగాఢమైన ప్రేమ మా దృష్టికి సరిగ్గా సరిపోయేలా చేస్తుందన్నారు.

